## ఆటో కార్మికులకు అండగా బీఆర్‌ఎస్: కాండూరి



మాజీ కార్పొరేటర్ నరేంద్రాచారికి సూచనలు చేస్తున్న కేటీఆర్

**బాలానగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** ఆటో కార్మికులకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని కాండూరి నరేంద్రాచార్య అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం జరిగిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమీక్షా సమావేశంలో బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తమకు అన్యాయం చేసిందని పార్టీ తమకు అండగా ఉండాలని కోరుతూ ఆటో కార్మికులు బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆటో కార్మికుల సమస్యలను తెలుసుకుని వారికి న్యాయం చేసే దిశగా చేపట్టబోయే కార్యాచరణపై కాండూరికి పలు సూచనలు చేశారు.

## కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికుల బతుకులు ఆగం

● ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ఆటో కార్మికులకు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ నర్సింహాయాదవ్, తదితరులు

**ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆటో డ్రైవర్ల బతుకు ఆగమైందని ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి, ఓల్డుబోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ఎర్రగడ్డలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించి అనంతరం ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకున్నారు. ఎర్రగడ్డ గోకుల్ థియేటర్ నుంచి సుల్తాన్‌నగర్ ఫ్రెండ్స్ పాయింట్ హోటల్ వరకు, నేతాజీనగర్, శంకర్‌లాల్‌నగర్ వరకు ఆటోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా వారు ఆటో కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అధికారంలోకి రాగానే ఆటో కార్మికుల కష్టాలు పటాపంచలవుతాయని వారు ఆటో కార్మికులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్, డివిజన్ నాయకులు ఇర్ఫాన్, హరినాథ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.

## హరిజన బస్తీలో బోర్‌వెల్ ఏర్పాటు



హరిజనబస్తీలో బోర్‌వెల్ పనులకు పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు తిరుపతి యాదవ్‌తో బస్తీ పెద్దలు

**ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** హరిజన బస్తీలో బోర్‌వెల్ పనులకు ఓల్డుబోయినపల్లి బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్‌తో పాటు బస్తీ పెద్దలు పూజలు నిర్వహించారు. బోర్‌వెల్ ఏర్పాటుకు ఎంపీ ఈటల రాజేందర్ సహాయ సహకారాలను ప్రజలు మరచిపోరని తిరుపతి యాదవ్ అన్నారు. డివిజన్ పరిధి హరిజన బస్తీలో బోరునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తిరుపతియాదవ్‌కు విన్నవించగా ఈ విషయాన్ని ఆయన ఈటలకు వివరించారు. స్పందించిన ఈటల బస్తీలో బోర్‌వెల్ ఏర్పాటు చేసేందుకు తన ఎంపీ నిధులను కేటాయించడంతో సోమవారం జలమండలి అధికారులు బీజేపీ నాయకుల సమక్షంలో బోరు పనులు చేపట్టి పూర్తిచేశారు. సకాలంలో స్పందించి నీటి కష్టాలను తీర్చినందుకు ఈటలకు, అందుకు కృషి చేసిన తిరుపతి యాదవ్‌కు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, బీజేపీ నాయకులు సత్యమూర్తి, శేఖర్, రమేష్, హర్జీత్ సింగ్, అరుణ్, బస్తీ వాసులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ కార్యదర్శి జి.కృష్ణ

**హైదర్‌నగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మించాలని, కూకట్‌పల్లి డివిజన్ ప్రశాంతినగర్‌లో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని పూర్తి చేయాలని కూకట్‌పల్లి మండల సీపీఐ కార్యదర్శి జి.కృష్ణ జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన నాయకులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. పేదలకు సరైన వైద్యం అందడం లేదని, ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో మనోచారి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 35, బెండకాయ 45, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 31, క్యాబేజీ 23, బీన్స్ 55, క్యారెట్ 70, గోబి పువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 60, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 55, క్యాప్సికం 55, ఆలుగడ్డ 28, కీర 20, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 65, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



బండి రమేశ్‌తో అసోసియేషన్ సభ్యులు

## కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

**కూకట్‌పల్లి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** ఏవీబీ పురం కాలనీ అభివృద్ధి కోసం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. కూకట్‌పల్లి 121వ డివిజన్ పరిధిలోని ఏవీబీ పురం వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా సింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా వెంకట్రావ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు బండి రమేశ్‌ను కలిసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, నాగిరెడ్డి, మేకల రమేశ్, లక్ష్మయ్య, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అసోసియేషన్ ముసుగులో అక్రమాలు..!

సభ్యులపై ఫిర్యాదు చేసిన నివాసితులు

చిత్తారమ్మ బస్తీ.. డబుల్ ఇండ్ల సముదాయంలో

ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న నిజాలు



డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం వద్ద పార్కు స్థలం కబ్జా చేసి షెడ్డు కట్టి అందులో ఏర్పాటు చేసిన బేకరీ



చిత్తారమ్మబస్తీ డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం ఇదే

**బాలానగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** బాలానగర్ చిత్తారమ్మ బస్తీ డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం వద్ద అసోసియేషన్ ముసుగులో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అసోసియేషన్ సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నారని నివాసితులు కొందరు మానవ హక్కుల సంఘం, మేడ్చల్ జిల్లా కలెక్టర్, బాలానగర్ మండల తహసీల్దార్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. హెచ్‌ఆర్‌సీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలతో జిల్లా సొసైటీ అధికారులకు అసోసియేషన్ సభ్యులు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టవద్దని అసోసియేషన్‌ను రద్దు చేస్తున్నట్లు సభ్యులు చెప్పడంతో బస్తీలో అక్రమాల పుట్ట ఒక్కొక్కటిగా కదులుతోంది.

### 9వ అంతస్థులోని 910, 912 ఫ్లాట్లపై నివాసితుల అభ్యంతరాలు

బస్తీలోని 9వ అంతస్థులో ఉన్న 910, 912 ఫ్లాట్ల నివాసితుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. బస్తీకి చెందని వేరే వ్యక్తులకు పట్టాలు ఇప్పించేందుకు అసోసియేషన్ సభ్యులు యత్నిస్తుండడంతో దీనిపై నివాసితులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పట్టాలు రాకముందే నిబంధనలను తుంగలో తొక్కి 910 ఫ్లాటును బీఆర్‌ఎస్ కార్యకర్తకు ఇప్పించేందుకు అతని వద్ద నుంచి రూ.10లక్షల చెక్కును, ఖర్చుల కోసం మరో లక్షను తీసుకుని బ్యాంకులో జమ చేసుకున్నట్లు నివాసితులు ఆరోపిస్తున్నారు.

### పిల్లల పార్కుకోసం కేటాయించిన స్థలంలో బేకరీ

పిల్లల ఆట స్థలం కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మాణం చేపట్టి బేకరీ ఏర్పాటు చేశారంటూ నివాసితులు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు రెండు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికి ఫలితం లేకుండా పోయిందని వారు తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నుంచి నోటీసులు అందుతున్నప్పటికి బేకరీ నిర్వాహకుడి వద్ద నుంచి అద్దె రూపంలో పెద్ద మొత్తాన్ని అసోసియేషన్ సభ్యులు వసూలు చేస్తూ బేకరీ నిర్వాహకుడికి కొమ్ముకాస్తున్నారని ఆరోపిస్తూ ఆ షెడ్డును వెంటనే కూల్చి వేయాలని నివాసితులు కొందరు హైడ్రా అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు నివాసితుల్లో ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.

# శైవాలయాలకు పోటెత్తిన భక్తులు



కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

**బాలానగర్/ఫతేనగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. ఉదయం 6 గంటలకే కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలకు తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ శివాలయం రోడ్డులోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం, భరత్‌నగర్‌లోని హరిహర కళాక్షేత్ర ఆలయం, బాలానగర్ ఫిరోజ్‌గూడ, వినాయకనగర్ శివాలయం, బాలానగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న శివాలయం, ఓల్డుబోయినపల్లిలోని శివాలయాలు భక్తులతో కిటకిడలాడాయి.



వన భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కొలుకు జైహింద్

## భూదేవిహిల్స్‌లో మహిళల వనభోజనం

**జీడిమెట్ల,అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** కార్తీక మాసం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవిహిల్స్‌లో సోమవారం మొదటి రోజు మహిళలు వన భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువనాయకుడు కొలుకు జైహింద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో విటల్, మల్లేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, శ్రీను, హనుమంతు, రమేష్, రఘు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 10 దరఖాస్తులు

**కుత్బుల్లాపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) :** కుత్బుల్లాపూర్, గాజులరామా రం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణిలో సమస్యలను పరిష్కరించాలని పలువురు ఫిర్యాదులు చేశారు. కుత్బుల్లాపూర్‌లో టౌన్‌ప్లానింగ్‌కు 4, ఇంజనీరింగ్ విభాగానికి 2 దరఖాస్తులు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. అదే విధంగా గాజులరామారం సర్కిల్‌లో టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలకు రెండు చొప్పున దరఖాస్తులు వచ్చాయని డీసీ మల్లారెడ్డి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.



అసోసియేషన్ సభ్యులను సత్కరిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

## చిన్న పరిశ్రమలతోనే దేశ ప్రగతి

● కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

**బాలానగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** చిన్న పరిశ్రమలపైనే దేశ ప్రగతి ఆధారపడి ఉన్నదని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని గీతానగర్, నవజీవన్‌నగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులుగా ఎన్నికైన మధుసూదన్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ క్యాతం వెంకటేశ్వర్లు, కోశాధికారి బి.రవి కార్పొరేటర్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సీహెచ్.రాజు, మున్నా, సత్యం, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 'ఇందిరానగర్ బస్తీ' అధ్యక్ష పదవిపై ఆశలు

● పోటీకి సిద్ధమవుతున్న నేతలు

**బాలానగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్ష పదవి కోసం వేడి రాజుకుంటోంది. అధ్యక్షుడు గిరిసాగర్‌పై అసంతృప్తితో సంఘం జనరల్ సెక్రెటరీ, కోశాధికారి తమ పదవులకు రాజీనామా చేయడంతో కమిటీ రద్దయిన విషయం తెలిసిందే. ఒక వైపు ఇండ్ల సర్వే రిపోర్టు జాబితా సిద్ధమవుతుంటే మరోవైపు త్వరలో జరగబోయే బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికల అధ్యక్ష పదవి పోటీకోసం నేతలు రడీ అవుతున్నారు. దీంతో బస్తీ ఎన్నికలపై ఊహాగానాలు మొదలయ్యాయి. పదవిని దక్కించుకునేందుకు కొందరు నేతలు అప్పుడే గుడిసె వాసులను ఆకట్టుకునే పనిలో పడినట్లు తెలుస్తోంది. అధ్యక్షపదవి కోసం గిరిసాగర్, గోవుపెం కట్‌రెడ్డి, మధుగౌడ్‌తో పాటు నగర సంఘం నుంచి మరో అభ్యర్థి అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్నట్లు తెలిసింది. పదవిని తనకే కేటాయించాలని గోవు వెంకట్‌రెడ్డి విజ్ఞప్తిచేస్తున్నట్లు బస్తీ నేతలు చెప్పుకుంటున్నారు. అధ్యక్ష పదవి, సంఘం సభ్యుల ముసుగులో అక్రమాలకు పాలుపడిన సభ్యులెవరినీ గెలిపించకూడదని బస్తీ వాసులు తీర్మానించుకోవడంతో అధ్యక్షుడి ఎంపికపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో బస్తీవాసులంతా మహబూబ్‌నగర్ వాస్తవ్యులు కావడం, పేదల తిరుపతిగా పేరొందిన మహబూబ్‌నగర్‌లో కురుమూర్తి జాతర జరుగుతుండడంతో కొందరు బస్తీ వాసులను సొంత ఖర్చులతో జాతరకు తీసుకువెళ్తూ వారి మద్దతు కూడగట్టుకునే పనిలో పడినట్లు తెలుస్తోంది.

## ప్రజావాణికి 11 ఫిర్యాదులు



ఫిర్యాదులను పరిశీలిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను సంబంధిత సర్కిల్ అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని జడ్సీ అపూర్వ్ చౌహాన్ అన్నారు. ఈ మేరకు సోమవారం జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పాల్గొన్నారు. టౌన్‌ప్లానింగ్-5, ఇంజనీరింగ్-3, ఎలక్ట్రికల్-2, అడ్మినిస్ట్రేటివ్‌కు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ చేసి త్వరితగతిన పరిష్కారం చూపాలని జోనల్ అధికారులను ఆదేశించారు.

# ఆగడాలకు అడ్డుకట్ట పడేనా?

ఇళ్ల మధ్య వైన్ షాపులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మద్యం ప్రియుల అల్లరి చేష్టలతో

500 కుటుంబాలకు నరకయాతన

ఆందోళనకరంగా కేపీహెచ్‌బీలోని కొన్నిప్రాంతాల్లో పరిస్థితి

నూతన వైన్ షాపుల కేటాయింపు వేళ స్థానికుల్లో ఆందోళన

ఈ సారైనా ఇక్కడి నుంచి తొలగించాలని విజ్ఞప్తి



కేపీహెచ్‌బీ పోచమ్మ టెంపుల్ పక్కన ఉన్న బాలాజీ వైన్స్ ముందు పరిస్థితి ఇదీ



కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్‌లో వైన్ షాపు వద్ద మద్యం ప్రియుల హడావిడి..

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** ఒకప్పుడు పేదలకు ఆవాసం అయిన కేపీహెచ్‌బీ ఇప్పుడిప్పుడే సంపన్న వర్గాలకు కేరాఫ్‌గా మారుతోంది. అదే సమయంలో గృహాల మధ్యలో మద్యం దుకాణాల వల్ల మహిళలు, యువతులు, నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం తాగి ఇండ్ల ముందే మూత్రం పోయడం, మద్యం బాటిళ్లు పగుల గొట్టడంతో పాటు నిత్యం గొడవలతో పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న జనం హడలెత్తిపోతున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు నివాసం ఉండే కేపీహెచ్‌బీ మూడో ఫేజ్-2, ఏడో ఫేజ్-1లో మద్యం దుకాణాలు ఉన్నాయి. అనధికారికంగా పర్మిట్ రూమ్‌లు, ఓపెన్ బార్‌లు నిర్వహిస్తూ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా 2025-27 కొత్త వైన్‌షాపులకు అనుమతులు జారీ చేయడంతో ఈసారైనా నివాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా ఉంటే హాయిగా జీవిస్తామని ఎల్ఐజీ, ఎంఐజీ నివాసితులు అధికారులను వేడుకుంటున్నారు.

### జనావాసాల మధ్య వైన్ షాపులు..

కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లోని ఎల్ఐజీ బ్లాకుల్లో వైన్‌షాపు ఏర్పాటు చేసి పదేళ్లు అవుతోంది. పక్కన పోచమ్మ గుడి ఉండటంతో అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు ధర్నాలు చేశారు. ఈసారి ఇక్కడ ఏర్పాటు చేయమని స్థానికులకు అప్పట్లో అధికారుల సమక్షంలో నిర్వాహకులు హామీ ఇచ్చారు. నాలుగేళ్ల క్రితం ఎంఐజీ గృహాల్లో మరో వైన్‌షాపు వచ్చింది. దాన్ని తీవ్రంగానే అడ్డుకున్నా పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని కేపీహెచ్‌బీ పీఎస్‌కు తరలించి నివాసితులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో స్థానికులు వదిలేశారు. ఆ రెండు వైన్‌షాపుల వల్ల సుమారు 500 కుటుంబాలు నరకయాతన అనుభవిస్తున్నాయి.



ప్రస్తుత సీఎం, అప్పటి ఎంపీ రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎంఐజీ వాసులు (ఫైల్)

### ఏడోఫేజ్‌లో అంత ప్రేమ ఎందుకో?

కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్‌లోని గెలాక్సీ వైన్ షాపుపై హౌసింగ్ బోర్డు అధికారులకు అంత ప్రేమ ఎందుకోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. సుమారు 500 గజాలకు పైగా హౌసింగ్ బోర్డు స్థలంలో ఓపెన్ బారుగా నిర్వాహకులు వాడుకుంటున్నా పట్టించుకోవడం లేదు. అన్ని ప్రాంతాల్లో ఖాళీ ప్రదేశాలను వేలం వేస్తున్నా ఇక్కడి స్థలంపై దృష్టి పెట్టకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పుడప్పుడు పోలీసులు కాస్త హడావిడి చేసినా ఆ తర్వాత షరా మాములే. ఎక్సైజ్ అధికారులు, హౌసింగ్ బోర్డు అధికారులు ఎవరూ ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఓపెన్ బార్‌కు వచ్చే మందుబాబుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని ఏడోఫేజ్ నివాసితులు చెబుతున్నారు. హౌసింగ్ బోర్డు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేస్తే ఇక్కడ వైన్‌షాపు పెట్టే పరిస్థితి ఉండదని, దీనివల్ల తాము ప్రశాంతంగా రాకపోకలు సాగించడానికి వీలుంటుందని స్థానికులు అంటున్నారు. అయితే దీనిపై అధికారులు దృష్టి సారించి మందుబాబుల ఆగడాలను అరికడతారా లేదా అన్నది వేచి చూడాలి.

### శుభకార్యాలు చేసుకోవాలన్నా భయమే..

వీరు ఏదైనా ఫంక్షన్ చేద్దామంటే ఎక్కడ అభాసుపాలు అవుతామోనని భయంతో వెనకడుగు వేస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే ఉదయం 11 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు మందుబాబుల ఆగడాలతో జనం హడలెత్తాల్సిందే. వచ్చిన అతిథులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఎలా అనే భయంతో కార్యక్రమాలు చేసుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. కేపీహెచ్‌బీ మూడో ఫేజ్ ఎంఐజీ బ్లాక్-20లో ఆరేళ్ల క్రితం ఎస్‌వీడీ స్పిరిట్స్ పేరుతో వైన్‌షాపు ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రత్యక్షంగా నాలుగు బ్లాకులు, పరోక్షంగా మరో ఎనిమిది బ్లాక్స్ అంటే సుమారు 72 కుటుంబాలతో పాటు ఆయా ప్రాంతాల గుండా రాకపోకలు బంద్‌చేసి ఆటోలు, బైక్‌లు నిలిపి బహిరంగంగానే మద్యం తాగడం కనిపిస్తోంది. దీనిపై ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి ఎంపీ రేవంత్‌రెడ్డిని సైతం కలిసిన స్థానికులు వైన్‌షాపును తొలగించాలని విన్నవించారు. అయితే ఈసారైనా ఆయా ప్రాంతాల్లో మద్యం షాపులు పెట్టకుండా చూడాలని ఎక్సైజ్, లా అండ్ ఆర్డర్, జీహెచ్‌ఎంసీ అధికారులను స్థానికులు వేడుకుంటున్నారు.

# ఆగడాలకు అడ్డుకట్ట పడేనా..?

- ఇళ్ల మధ్య వైన్ షాపులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మద్యం ప్రియుల అల్లరి చేష్టలతో
- 500 కుటుంబాలకు నరకయాతన
- ఆందోళనకరంగా కేపీహెచ్‌బీలోని కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి
- నూతన వైన్ షాపుల కేటాయింపు వేళ స్థానికుల్లో ఆందోళన
- ఈ సారైనా ఇక్కడి నుంచి తొలగించాలని విజ్ఞప్తి

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** ఒకప్పుడు పేదలకు ఆవాసం అయిన కేపీహెచ్‌బీ ఇప్పుడిప్పుడే సంపన్న వర్గాలకు కేరాఫ్‌గా మారుతోంది. అదే సమయంలో గృహాల మధ్యలో మద్యం దుకాణాల వల్ల మహిళలు, యువతులు, నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం తాగి ఇండ్ల ముందే మూత్రం పోయడం, మద్యం బాటిళ్లు పగుల గొట్టడంతో పాటు నిత్యం గొడవలతో పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న జనం హడలెత్తిపోతున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు నివాసం ఉండే కేపీహెచ్‌బీ మూడో ఫేజ్-2, ఏడో ఫేజ్-1లో మద్యం దుకాణాలు ఉన్నాయి. అనధికారికంగా పర్మిట్ రూమ్‌లు, ఓపెన్ బార్‌లు నిర్వహిస్తూ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా 2025-27 కొత్త వైన్‌షాపులకు అనుమతులు జారీ చేయడంతో ఈసారైనా నివాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా ఉంటే హాయిగా జీవిస్తామని ఎల్ఐజీ, ఎంఐజీ నివాసితులు అధికారులను వేడుకుంటున్నారు.

### జనావాసాల మధ్య వైన్ షాపులు..

కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లోని ఎల్ఐజీ బ్లాకుల్లో వైన్‌షాపు ఏర్పాటు చేసి పదేళ్లు అవుతోంది. పక్కన పోచమ్మ గుడి ఉండటంతో అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు ధర్నాలు చేశారు. ఈసారి ఇక్కడ ఏర్పాటు చేయమని స్థానికులకు అప్పట్లో అధికారుల సమక్షంలో నిర్వాహకులు హామీ ఇచ్చారు. నాలుగేళ్ల క్రితం ఎంఐజీ గృహాల్లో మరో వైన్‌షాపు వచ్చింది. దాన్ని తీవ్రంగానే అడ్డుకున్నా పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని కేపీహెచ్‌బీ పీఎస్‌కు తరలించి నివాసితులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో స్థానికులు వదిలేశారు. ఆ రెండు వైన్‌షాపుల వల్ల సుమారు 500 కుటుంబాలు నరకయాతన అనుభవిస్తున్నాయి.


కేపీహెచ్‌బీ పోచమ్మ టెంపుల్ పక్కన ఉన్న బాలాజీ వైన్స్ ముందు పరిస్థితి ఇదీ


కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్‌లో వైన్ షాపు వద్ద మద్యం ప్రియుల హడావిడి..


ప్రస్తుత సీఎం, అప్పటి ఎంపీ రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎంఐజీ వాసులు (ఫైల్)

### ఏడోఫేజ్‌పై అంత ప్రేమ ఎందుకో?

కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్‌లోని గెలాక్సీ వైన్ షాపుపై హౌసింగ్ బోర్డు అధికారులకు అంత ప్రేమ ఎందుకోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. సుమారు 500 గజాలకు పైగా హౌసింగ్ బోర్డు స్థలంలో ఓపెన్ బారుగా నిర్వాహకులు వాడుకుంటున్నా పట్టించుకోవడం లేదు. అన్ని ప్రాంతాల్లో ఖాళీ ప్రదేశాలను వేలం వేస్తున్నా ఇక్కడి స్థలంపై దృష్టి పెట్టకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పుడప్పుడు పోలీసులు కాస్త హడావిడి చేసినా ఆ తర్వాత షరా మామూలే. ఎక్సైజ్ అధికారులు, హౌసింగ్ బోర్డు అధికారులు ఎవరూ ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఓపెన్ బార్‌కు వచ్చే మందుబాబుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని ఏడోఫేజ్ నివాసితులు చెబుతున్నారు. హౌసింగ్ బోర్డు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేస్తే ఇక్కడ వైన్‌షాపు పెట్టే పరిస్థితి ఉండదని, దీనివల్ల తాము ప్రశాంతంగా రాకపోకలు సాగించడానికి వీలుంటుందని స్థానికులు అంటున్నారు. అయితే దీనిపై అధికారులు దృష్టి సారించి మందుబాబుల ఆగడాలను అరికడతారా లేదా అన్నది వేచి చూడాలి.

### శుభకార్యాలు చేసుకోవాలన్నా భయమే..

వీరు ఏదైనా ఫంక్షన్ చేద్దామంటే ఎక్కడ అభాసుపాలు అవుతామోనని భయంతో వెనకడుగు వేస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే ఉదయం 11 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు మందుబాబుల ఆగడాలతో జనం హడలెత్తాల్సిందే. వచ్చిన అతిథులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఎలా అనే భయంతో కార్యక్రమాలు చేసుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. కేపీహెచ్‌బీ మూడో ఫేజ్ ఎంఐజీ బ్లాక్-20లో ఆరేళ్ల క్రితం ఎస్‌వీడీ స్పిరిట్స్ పేరుతో వైన్‌షాపు ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రత్యక్షంగా నాలుగు బ్లాకులు, పరోక్షంగా మరో ఎనిమిది బ్లాక్స్ అంటే సుమారు 72 కుటుంబాలతో పాటు ఆయా ప్రాంతాల గుండా రాకపోకలు బంద్‌చేసి ఆటోలు, బైక్‌లు నిలిపి బహిరంగంగానే మద్యం తాగడం కనిపిస్తోంది. దీనిపై ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి ఎంపీ రేవంత్‌రెడ్డిని సైతం కలిసిన స్థానికులు వైన్‌షాపును తొలగించాలని విన్నవించారు. అయితే ఈసారైనా ఆయా ప్రాంతాల్లో మద్యం షాపులు పెట్టకుండా చూడాలని ఎక్సైజ్, లా అండ్ ఆర్డర్, జీహెచ్ఎంసీ అధికారులను స్థానికులు వేడుకుంటున్నారు.


షేక్‌పేట డివిజన్ ఓయూ కాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

## కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

**రాయదుర్గం, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట డివిజన్‌లోని ఓయూ కాలనీలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి బీజేపీకి ఓట్లు వేసి దీపక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మీనలాల్‌సింగ్, వసంతకుమార్‌యాదవ్, స్వామిగౌడ్, నరసింహరావు, అనిల్‌గౌడ్, నందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

**చందానగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ డివిజన్లకు చెందిన ప్రజలు తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేశారు.ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు అధికారులు వెల్లడించారు.

## సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో షష్టి పూజలు

**చందానగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** చందానగర్ డివిజన్ కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్ప ఆలయ ప్రాంగణంలోని వల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో షష్టి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణం కనుల పండువగా జరిపించారు.


కవాతు నిర్వహిస్తున్న స్వయం సేవకులు

## శేరిలింగంపల్లిలో స్వయం సేవకుల కవాతు

**గచ్చిబౌలి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్రీయ స్వయం సేవక్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లిలో స్వయం సేవకుల కవాతు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ అచ్చవెళ్లి భానుప్రకాశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ సంఘటన కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభించారన్నారు. సంఘ్ స్వయం సేవకులకు క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నతమైన సద్గుణాలు అలవడే విధంగా శిక్షణ ఇస్తుందన్నారు. సంఘం అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక కేంద్రం, శ్రీశైలంలోని ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రం, అయోధ్యలోని భవ్యమైన శ్రీరామ మందిరం సంఘం కృషి వల్లే నిర్మితమైనట్లు ఆయన వెల్లడించారు.

## ఇళ్లలో చోరీకి యత్నించిన దొంగలు

**మియాపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** మూడు ఇళ్లలో గుర్తుతెలియని దుండగులు చోరీకి యత్నించిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ మాతృశ్రీనగర్‌లో శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దొంగతనం చేసేందుకు ఇళ్లలోకి చొరబడగా, శబ్ధం విని అక్కడ ఉన్న ఓ శునకం వారి వెంట పడింది. దీంతో దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. ఇద్దరు దొంగలు దొంగతనం చేసేందుకు ఇళ్లలోకి చొరబడుతున్న దృశ్యాలు సీసీ టీవీ కెమెరాలలో నమోదయ్యాయి. మియాపూర్ పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా మూడు ఇళ్లలో ఇద్దరు దుండగులు దొంగతనం చేసేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యాలు నమోదైనట్లు తెలిపారు. ఈ మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి ఆత్మహత్య

**చందానగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హుడా కాలనీ బి3-72లో నివాసం ఉండే కాసిరెడ్డి పురుషోత్తంరెడ్డి కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కేరళకు చెందిన జైకుమార్, శాంతమ్మ, రాజన్‌బాబు అనే వ్యక్తుల దగ్గర 7 సంవత్సరాల క్రితం రూ.13 లక్షల అప్పు తీసుకున్నాడు. అప్పుడప్పుడు కొంత అప్పు కట్టేవాడు. ఈ క్రమంలో ఇంత అప్పు ఎప్పుడు తీరుస్తానా అని మానసిక క్షోభకు గురై ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడి కుమారుడు హరినాథ్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### మరో ప్రాంతంలో..

అనుమానాస్పదంగా ఓ వ్యక్తి తాను ఉంటున్న భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగండ్లలోని రాంకీ వన్ గెలాక్సియాలో భార్య, ఇద్దరు కుతూర్లతో కలిసి నివాసం ఉంటున్న కన్నెగుండ్ల శ్రీనివాసరావు(46) ఐటీ ఉద్యోగి. అతడు సోమవారం ఉదయం తాను ఉంటున్న భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి కమలమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. అయితే శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకున్నాడా? లేదా ఎవరైనా తోసేశారా అనే విషయాలు దర్యాప్తులో తేలనున్నాయి.


అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ కార్యదర్శి జి.కృష్ణ

## కూకట్‌పల్లిలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలి

**హైదర్‌నగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మించాలని, కూకట్‌పల్లి డివిజన్ ప్రశాంతినగర్‌లో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని పూర్తి చేయాలని కూకట్‌పల్లి మండల సీపీఐ కార్యదర్శి జి.కృష్ణ జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన నాయకులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. పేదలకు సరైన వైద్యం అందడం లేదని, ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో మనోచారి తదితరులు పాల్గొన్నారు.

## శైవాలయాల్లో ఘన పూజలు

**చందానగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా శైవాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు ఆలయాలకు క్యూ కట్టారు. పలు ప్రాంతాల్లో ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. చందానగర్ డివిజన్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలోని శివుడికి, చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని భవానీ శంకరాలయం, హుడాకాలనీ శివాలయం, హుడాకాలనీ ఫేజ్-1 అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శివాలయం, రెడ్డికాలనీ రామాలయంలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి, వేముకుంట వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలోని శివాలయం సహా పలు ఆలయాల్లో భక్తులు విశేష పూజలు చేశారు.

### లక్ష దీపోత్సవం ప్రారంభం..

కార్తీక మాసం పర్వదినం సందర్భంగా 10 రోజుల పాటు నిర్వహించే లక్ష దీపోత్సవం శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి దేవాలయంలో సోమవారం ప్రారంభమైంది. ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి రమణమూర్తి కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణార్థం కార్తీక మాసంలో ప్రతి సంవత్సరం లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది సైతం భక్తుల సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజూ 10 వేల దీపాలను వెలిగించి శివుడికి అర్పిస్తామన్నారు.


శివ లింగానికి అభిషేకం చేస్తున్న అర్చకులు

## అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

### అదనపు కలెక్టర్‌కు ఆకుల సతీష్ బృందం ఫిర్యాదు

**నిజాంపేట్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువుల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ బృందం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ వాటిపై చర్యలు తీసుకోకుండా నిర్మాణదారులకు సహకరిస్తున్నారని, ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా సర్వేనెంబర్ 274 చూపుతూ 233/15 ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని అక్రమ విల్లాల అనుమతులు, నిర్మాణాలు చేపడుతున్నారని బాచుపల్లి తహశీల్దార్, కమిషనర్‌కు లేఖ రాసినా మూడు నెలల నుంచి కమిషనర్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అదే విధంగా సర్వే నెంబర్ 141 అనుమతి తీసుకుని 142 యూఎల్‌సీ ప్రభుత్వ భూమిలో అక్ర మ నిర్మాణంపై కూడా లేఖ రాసి మూడు నెల లు గడుస్తుందని అన్నారు. ఈ రెండు నిర్మాణాల విషయంలో కమిషనర్ నిర్మాణదారులకు వంత పాడుతున్నారని ఆరోపించారు. కమిషనర్ సాబేర్ అలీ ప్రభుత్వ భూములు, చెరువుల్లో అక్రమాలకు సహకరిస్తుండడంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అరుణ్‌రావు, చందు, ఈశ్వర్‌రెడ్డి, పాండు పాల్గొన్నారు.


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్ బృందం


ఎన్నికల ప్రచారంలో కూన శ్రీశైలంగౌడ్, మంత్రి వివేక్

## నవీన్‌యాదవ్ గెలుపు ఖాయం: శ్రీశైలంగౌడ్

**జీడిమెట్ల,అక్టోబరు27(ఆంధ్రజ్యోతి):** నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి షేక్‌పేట్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ప్రజాపాలన విధానాన్ని చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు నిత్యం తప్పుడు ఆరోణలు చేస్తున్నాయని మండిపడ్డారు. నవీన్‌యాదవ్‌పై అసత్య ప్రచారాలు చేసి గెలవాలనే వారి భ్రమలు చెల్లవన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహారావు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపక్‌రెడ్డి

## దీపక్‌రెడ్డిని గెలిపించాలి: ఎంపీ లక్ష్మణ్

**ఎర్రగడ్డ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని తెలంగాణలో కూడా అమలు చేయాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ స్పష్టం చేశారు. బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం యూసుఫ్‌గూడలో ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తెలంగాణను భ్రష్టు పట్టించాయని, రాజకీయాలతో రాష్ట్రాన్ని అప్పులలో కుంగదీశాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఎంఐఎం చేయి పట్టుకుని ముందుకు సాగుతోందని తీవ్రంగా మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్‌తో చేసినట్లే ఇప్పుడు ఎంఐఎంను పెంచి పోషిస్తూ సంతుష్టి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.


అసోసియేషన్ సభ్యులను సత్కరిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

## చిన్న పరిశ్రమలతోనే దేశ ప్రగతి

- కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

**బాలానగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** చిన్న పరిశ్రమలపైనే దేశ ప్రగతి ఆధారపడి ఉన్నదని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని గీతానగర్, నవజీవన్‌నగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులుగా ఎన్నికైన మధుసూదన్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ క్యాతం వెంకటేశ్వర్లు, కోశాధికారి బి.రవి కార్పొరేటర్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సీహెచ్.రాజు, మున్నా, సత్యం, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 35, బెండకాయ 45, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 31, క్యాబేజీ 23, బీన్స్ 55, క్యారెట్ 70, గోబి పువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 60, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 55, క్యాప్సికం 55, ఆలుగడ్డ 28, కీర 20, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 65, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

**కూకట్‌పల్లి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** ఏవీబీ పురం కాలనీ అభివృద్ధి కోసం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. కూకట్‌పల్లి 121వ డివిజన్ పరిధిలోని ఏవీబీ పురం వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా సింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా వెంకట్రావ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు బండి రమేశ్‌ను కలిసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, నాగిరెడ్డి, మేకల రమేశ్, లక్ష్మయ్య, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.


బండి రమేశ్‌తో అసోసియేషన్ సభ్యులు


ఛట్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్


నల్లగండ్లలో ఛట్ పూజలో పాల్గొన్న బీజేపీ నేత రవికుమార్‌యాదవ్ తదితరులు

## భక్తిశ్రద్ధలతో ఛట్ పూజ

**గచ్చిబౌలి, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** నల్లగండ్ల చెరువుకట్టపై ఏర్పాటు చేసిన ఛట్ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. అత్యంత పవిత్రంగా భావించే గొప్ప పండుగ ఛట్‌పూజ అన్నారు. బిహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, చత్తీస్‌ఘడ్, గుజరాత్, గయ, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో కార్తీక మాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ అన్నారు. ఛట్ పూజను దళ్‌ఛట్, ఛతి, సూర్యషష్టి అని కూడా అంటారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాజేందర్, లక్ష్మణ్, సురేష్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ నేత రవికుమార్‌యాదవ్ పూజలు..

నల్లగండ్లలో నిర్వహించిన ఛట్ పూజలో శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యక్ష దైవంగా భూమి మీద మనకు మనుగడ కల్పిస్తున్న సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వహించే పూజనే ఛట్ పూజ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఉత్తర భారతీయులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదైంది. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 26న కాంగ్రెస్ ప్రచార రథం డ్రైవర్ లక్ష్మీనరసింహ నగర్‌లో ప్రచారం నిర్వహించి రోడ్డు పక్కకు ఆపాడు. పాదయాత్రగా వస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు నాయకులు భాస్కర్, ఫయీమ్, నాగరాజు, రవి, సంతోష్ ప్రచార రథం డ్రైవర్ రమేష్‌కు చేతివేలు చూపెడుతూ దురుసుగా మాట్లాడిన వీడియో ఆధారంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రౌడీషీటర్ల బైండోవర్

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే రౌడీషీటర్లపై కఠిన చర్యలు ఉంటాయని మధురానగర్ సీఐ ప్రభాకర్ హెచ్చరించారు. ఉప ఎన్నిక నేపథ్యంలో స్టేషన్ పరిధిలో ఉన్న పాత రౌడీషీటర్లను కొన్ని రోజులుగా బైండోవర్ చేస్తున్నారు. చిన్నశ్రీశైలం యాదవ్, రమేష్ తన్నుఖాన్, అప్పుఖాన్, లక్ష్మణ్, భూపతి పవన్, మురళి, మోహన్ రెడ్డి, యూనిస్‌తో పాటు మరో పది మందిని ఇప్పటి వరకు బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.


ఎన్నికల ప్రచారంలో కూన శ్రీశైలంగౌడ్, మంత్రి వివేక్

## 'భారీ మెజార్టీతో నవీన్‌యాదవ్ గెలుపు ఖాయం'

**జీడిమెట్ల,అక్టోబరు27(ఆంధ్రజ్యోతి):** నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి షేక్‌పేట్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ప్రజాపాలన విధానాన్ని చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు నిత్యం తప్పుడు ఆరోణలు చేస్తున్నాయని మండిపడ్డారు. నవీన్‌యాదవ్‌పై అసత్య ప్రచారాలు చేసి గెలవాలనే వారి భ్రమలు చెల్లవన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహారావు పాల్గొన్నారు.

## మైసమ్మనగర్‌లో అక్రమ నిర్మాణాలను ఆపించండి


ఉప కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకుడు అరుణ్‌కుమార్

**జీడిమెట్ల,అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్‌లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుణ్‌కుమార్, ఉప కమిషనర్ మల్లారెడ్డికి ప్రజావాణిలో వినతి పత్రం అందచేశారు. మైసమ్మనగర్ రోడ్డు నంబర్ 3లో కొందరు వాటర్ ట్యాంక్ ఎదురుగా తమ ఇష్టాను సారంగా నిర్మాణాలు సాగిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ స్తంభాలను జరిపి రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు.


వన భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కొలుకు జైహింద్

## భూదేవిహిల్స్‌లో మహిళల వనభోజనం

**జీడిమెట్ల,అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** కార్తీక మాసం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవిహిల్స్‌లో సోమవారం మొదటి రోజు మహిళలు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువనాయకుడు కొలుకు జైహింద్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో విటల్, మల్లేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, శ్రీను, హనుమంతు, రమేష్, రఘు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.


ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తును పరిశీలిస్తున్న డీసీ నర్సింహ

## ప్రజావాణిలో 10 దరఖాస్తులు

**కుత్బుల్లాపూర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి) :** కుత్బుల్లాపూర్, గాజులరామా రం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణిలో సమస్యలను పరిష్కరించాలని పలువురు పిర్యాదులు చేశారు. కుత్బుల్లాపూర్‌లో టౌన్‌ప్లానింగ్‌కు 4, ఇంజనీరింగ్ విభాగానికి 2 దరఖాస్తులు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. అదే విధంగా గాజులరామారం సర్కిల్‌లో టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలకు రెండు చొప్పున దరఖాస్తులు వచ్చాయని డీసీ మల్లారెడ్డి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## కూకట్‌పల్లిలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలి


అధికారులకు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ కార్యదర్శి జి.కృష్ణ

**హైదర్‌నగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మించాలని, కూకట్‌పల్లి డివిజన్ ప్రశాంతినగర్‌లో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని పూర్తి చేయాలని కూకట్‌పల్లి మండల సీపీఐ కార్యదర్శి జి.కృష్ణ జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన నాయకులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. పేదలకు సరైన వైద్యం అందడం లేదని, ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో మనోచారి పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు అండగా బీఆర్ఎస్: కాండూరి



మాజీ కార్పొరేటర్ నరేంద్రాచారికి సూచనలు చేస్తున్న కేటీఆర్

**బాలానగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** ఆటో కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని కాండూరి నరేంద్రాచార్య అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమీక్షా సమావేశంలో బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తమకు అన్యాయం చేసిందని పార్టీ తమకు అండగా ఉండాలని కోరుతూ ఆటో కార్మికులు బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.



సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ గ్రామం వరకున్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగిస్తున్న కుత్బుల్లాపూర్ మున్సిపల్ అధికారులు, సిబ్బం ది
- పేట్ బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి)

# అసోసియేషన్ ముసుగులో అక్రమాలు..!

**సభ్యులపై ఫిర్యాదు చేసిన నివాసితులు**
**చిత్తారమ్మ బస్తీలో డబుల్ ఇండ్ల సముదాయంలో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న నిజాలు**


డబల్ బెడ్రూం ఇండ్ల సముదాయం వద్ద పార్కు స్థలం కబ్జా చేసి షెడ్డు కట్టి అందులో ఏర్పాటు చేసిన బేకరీ


చిత్తారమ్మబస్తీ డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం ఇదే

**బాలానగర్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** బాలానగర్ చిత్తారమ్మ బస్తీ డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం వద్ద అసోసియేషన్ ముసుగులో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అసోసియేషన్ సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నారని నివాసితులు కొందరు మానవ హక్కుల సంఘం, మేడ్చల్ జిల్లా కలెక్టర్, బాలానగర్ మండల తహసీల్దార్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. హెచ్‌ఆర్‌సీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలతో జిల్లా సొసైటీ అధికారులకు అసోసియేషన్ సభ్యులు ఎలాంటి కార్యకలాపాలు చేపట్ట వద్దని అసోసియేషన్‌ను రద్దు చేస్తున్నట్లు సభ్యులు చెప్పడంతో బస్తీలో అక్రమాల పుట్ట ఒక్కొక్కటిగా కదులుతోంది.

### 9వ అంతస్థులోని 910, 912 ఫ్లాట్లపై నివాసితుల అభ్యంతరాలు

బస్తీలోని 9వ అంతస్థులో ఉన్న 910, 912 ఫ్లాట్ల నివాసితుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. బస్తీకి చెందని వేరే వ్యక్తులకు పట్టాలు ఇప్పించేందుకు అసోసియేషన్ సభ్యులు యత్నిస్తుండడంతో దీనిపై నివాసితులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పట్టాలు రాకముందే నిబంధనలను తుంగలో తొక్కి 910 ఫ్లాటును బీఆర్ఎస్ కార్యకర్తకు ఇప్పించేందుకు అతని వద్ద నుంచి రూ.10లక్షల చెక్కును, ఖర్చుల కోసం మరో లక్షను తీసుకుని బ్యాంకులో జమ చేసుకున్నట్లు నివాసితులు ఆరోపిస్తున్నారు.

### పిల్లల పార్కుకోసం కేటాయించిన స్థలంలో బేకరీ

పిల్లల ఆట స్థలం కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మాణం చేపట్టి బేకరీ ఏర్పాటు చేశారంటూ నివాసితులు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు రెండు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికి ఫలితం లేకుండా పోయిందని వారు తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నుంచి నోటీసులు అందుతున్నప్పటికి బేకరీ నిర్వాహకుడి వద్ద నుంచి అద్దె రూపంలో పెద్ద మొత్తాన్ని అసోసియేషన్ సభ్యులు వసూలు చేస్తూ బేకరీ నిర్వాహకుడికి కొమ్ముకాస్తున్నారని ఆరోపిస్తూ ఆ షెడ్డును వెంటనే కూల్చి వేయాలని నివాసితులు కొందరు హైడ్రా అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు నివాసితుల్లో ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.

## వార్డుల విభజన పూర్తిచేసి ఎన్నికలు నిర్వహించాలి


మేడ్చల్ జాయింట్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్‌లు

**పేట్‌బషీరాబాద్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, దుండిగల్, తూంకుంట పురపాలక సంఘాల్లో వార్డుల విభజన, రిజర్వేషన్‌లను పూర్తిచేసి ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచ్‌లు మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో విజయేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘాల పరిధిలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, పురపాలక సంఘాలు ఏర్పడిన నాటి నుంచి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. గ్రామాల్లో సమస్యలు పేరుకపోయాయని పురపాలక సంఘం పరిధిలో వార్డుల విభజన చేసి, ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచ్‌లు జిమ్మి నాగమణి దేవేందర్, కావలి గణేష్, భైరి ఈశ్వర్, మేడ్చల్ మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, శామీర్‌పేట మాజీ జడ్పీటీసీ లలిత, మాజీ కౌన్సిలర్లు మహేష్, మాజీ వార్డు సభ్యులు ఉన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు: తహసీల్దార్

**గాజులరామారం, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి) :** దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కుత్బుల్లాపూర్ మండల తహసీ ల్దార్ అశోక్ కుమార్ అన్నారు. మండల కార్యాలయానికి వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చే వారు నేరుగా అధికారులను సంప్రదించి పనులను చేయించుకోవాలన్నారు. ఆదాయం, కుల సర్టిఫికెట్ల కోసం వచ్చే అభ్యర్థులు మీ సేవా కేంద్రంలో దరఖాస్తుల చేసుకొని మండల కార్యాలయంలో అందించాలని సూచించారు. అధికారులు వాటిని తనిఖీ చేసి సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

## భైరాన్ చెరువులో డ్రైనేజీ మురుగును అరికట్టాలి

**నిజాంపేట్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని భైరాన్ చెరువు పైనున్న కాలనీల నుంచి వస్తున్న అధిక డ్రైనేజీ ప్రవాహంతో చెరువులోని చేపలు మృత్యువాత పడుతున్నాయని ముదిరాజ్‌లు తెలిపారు. ఈవిషయమై మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్, అశోక్ ముదిరాజ్ సంఘం సభ్యులంతా సోమవారం కమిషనర్ సాబేర్ అలీని కలిసి చెరువులో డ్రైనేజీ కలువకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

**అదనపు కలెక్టర్‌కు ఆకుల సతీష్ బృందం ఫిర్యాదు**


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్ బృందం

**నిజాంపేట్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువుల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ బృందం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ వాటిపై చర్యలు తీసుకోకుండా నిర్మాణదారులకు సహకరిస్తున్నారని, ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా సర్వేనెంబర్ 274 చూపుతూ 233/15 ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని అక్రమ విల్లాల అనుమతులు, నిర్మాణాలు చేపడుతున్నారని బాచుపల్లి తహశీల్దార్, కమిషనర్‌కు లేఖ రాసినా మూడు నెలల నుంచి కమిషనర్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అదే విధంగా సర్వే నెంబర్ 141 అనుమతి తీసుకుని 142 యూఎల్‌సీ ప్రభుత్వ భూమిలో అక్ర మ నిర్మాణంపై కూడా లేఖ రాసి మూడు నెల లు గడుస్తుందని అన్నారు. ఈ రెండు నిర్మాణాల విషయంలో కమిషనర్ నిర్మాణదారులకు వంత పాడుతున్నారని ఆరోపించారు. కమిషనర్ సాబేర్ అలీ ప్రభుత్వ భూములు, చెరువుల్లో అక్రమాలకు సహకరిస్తుండడంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరా రు. వినతిపత్రం అందజేసిన వారిలో అరుణ్ రావు, చందు, ఈశ్వర్‌రెడ్డి, పాండు, ఉన్నారు.

## గడువు ముగిసిన సరుకుల విక్రయంతో మోసం


ఎక్స్‌పైర్ తేదీపై అంటించిన స్టిక్కర్

**నిజాంపేట్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీహోమ్స్ కాలనీ ప్రాంతంలో ఉన్న రెలియన్స్ స్మార్ట్ స్టోర్‌లో గడువు ముగిసిన వస్తువులను అమ్ముతున్నారని, వాటిని ఎవరూ కొనవద్దని శ్రీహోమ్స్ కాలనీకి చెందిన గట్టు అచ్యుత్‌రెడ్డి తెలిపారు. శ్రీహోమ్స్ కాలనీకి చెంది గట్టు అచ్యుత్‌రెడ్డి ఈనెల 26న రాత్రి 8.30కు నిత్యావసర సరుకులతో పాటు మావ కేక్ రస్క్ కొనుగోలు చేశారు. అమ్మకందారు కేక్ ఎక్స్‌పైరీ తేదీ కన్పించకుండా దానిపై ఆఫర్ రేట్ స్టిక్కర్‌ను వేసి విక్రయానికి పెట్టాడు. దీనిని కొనుగోలు చేసిన అచ్యుత్‌రెడ్డి ఇంటికి వచ్చి ఆ స్టిక్కర్ తీసి చూడగా తేదీ ముగిసినట్లు గుర్తించాడు. ఆ రాత్రి 9.45 లకు సదరు షాపుకు వెళ్లి నిర్వాహకులను ప్రశ్నిస్తే పొరపాటు జరిగి ఉండవచ్చని వారు సమాధానమిచ్చారు. పొరపాటు జరిగితే ఒక బాక్సుకు మాత్రమే అవుతుందని, మొత్తం స్టాకును పరిశీలించి వీడియో తీయించి చూపించగా దుకాణదారుడినుంచిసమాధానం లేదు. ఈవిషయమై మేడ్చల్ జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## వెంకన్న జూనియర్ కాలేజీని వెంటనే తెరిపించాలి

**ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రెటరీకి ఎన్ఎస్‌యూఐ ఫిర్యాదు**


జూనియర్ కాలేజీపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

**జీడిమెట్ల,అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి):** చింతల్‌లో అర్థాంతరకంగా మూతపడిన వెంకన్న జూనియర్ కాలేజీని వెంటనే తెరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించారు. కాలేజీ యాజమాన్యానికి, భవన యజమానికి మధ్య నెలకొన్న అద్దె విషయంలో వివాదం తలెత్తి కాలేజీని మూసివేయడం అన్యాయమన్నారు. దసరా సెలవులకు వెళ్లిన విద్యార్థులు తిరిగి కాలేజీకి రావడంతో కాలేజీ గేట్లు మూతపడి ఉండటం చూసి విద్యార్థులు విస్తుపోయారు. పదిరోజులుగా కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్నా, యాజమాన్యం స్పందించకపోవడంతో సోమవారం జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్‌కు ఫిర్యాదు చేశారు. సీఐ మాట్లాడుతూ, యాజమాన్యం కనీసం ఫ్యాకల్టీకి కూడా జీతాలు ఇవ్వక పోవడంతో వారు కూడా ఆందోళనకు దిగారని, ఈవిషయాన్ని డీఈఐఓ కిషన్‌కు తెలియచేసినట్టు తెలిపారు. యజమానిని కూడా పిలిచి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సహకరించాలని కోరినట్టు తెలిపారు. ఇదిలా ఉండగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి రాకేష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులు తెలంగాణా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ జాయింట్ సెక్రెటరీ వసుంధరకు కాలేజీపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందచేశారు. వారు స్పందిస్తూ.. యాజమాన్యం కాలేజీని నడపక పోతే విద్యార్థులను ప్రభుత్వ కాలేజీకి తరలిస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికుల బతుకులు ఆగం

● ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆటో డ్రైవర్ల బతుకు ఆగమైందని ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి, ఓల్డుబోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ఎర్రగడ్డలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించి అనంతరం ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకున్నారు. ఎర్రగడ్డ గోకుల్ థియేటర్ నుంచి సుల్తాన్‌నగర్ ఫ్రెండ్స్ పాయింట్ హోటల్ వరకు, నేతాజీనగర్, శంకర్‌లాల్‌నగర్ వరకు ఆటోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా వారు ఆటో కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారంలోకి రాగానే ఆటో కార్మికుల కష్టాలు పటాపంచలవుతాయని వారు ఆటో కార్మికులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్, డివిజన్ నాయకులు ఇర్ఫాన్, హరినాథ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.

## శివాలయాల్లో కార్తీక పూజలు


బ్యాంక్ కాలనీ శివాలయంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శివలింగం


ఎంఎన్‌రెడ్డినగర్‌లోని ఆలయంలో శివుడ్ని దర్శించుకుంటున్న భక్తులు

**పేట్‌బషీరాబాద్, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి) :** కార్తీక మాసం సందర్భంగా జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డి నగర్ శ్రీ కాశీ విశ్వే శ్వరస్వామి ఆలయం, బ్యాంక్ కాలనీలోని శ్రీ గంగాలలితాకామేశ్వరి సమితా శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయం, మూడుగుళ్ల దేవాలయం , కొంపల్లి మున్సిపల్ లోని శివాలయాల్లో భక్తులు మొదటి సోమవారం తెల్లవారు జాము నుంచే ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయాలో కార్తీక దీపాలు వెలిగించి, శివుడికి అభిషేకం చేయించి, మొక్కులను చెల్లించుకున్నారు. శివాలయాల్లో ఎక్కడ చూసినా భక్తులే కనిపించారు.


హరిజనబస్తీలో బోర్‌వెల్ పనులకు పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

## హరిజన బస్తీలో బోర్‌వెల్ ఏర్పాటు

**ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):** హరిజన బస్తీలో బోర్‌వెల్ పనులకు ఓల్డుబోయినపల్లి బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్‌తో పాటు బస్తీ పెద్దలు పూజలు నిర్వహించారు. బోర్‌వెల్ ఏర్పాటుకు ఎంపీ ఈటల రాజేందర్ సహాయ సహకారాలను ప్రజలు మరచిపోరని తిరుపతి యాదవ్ అన్నారు. డివిజన్ పరిధి హరిజన బస్తీలో బోరునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తిరుపతియాదవ్‌కు విన్నవించగా ఈ విషయాన్ని ఆయన ఈటలకు వివరించారు. స్పందించిన ఈటల బస్తీలో బోర్‌వెల్ ఏర్పాటు చేసేందుకు తన ఎంపీ నిధులను కేటాయించడంతో సోమవారం జలమండలి అధికారులు బీజేపీ నాయకుల సమక్షంలో బోరు పనులు చేపట్టి పూర్తిచేశారు. సకాలంలో స్పందించి నీటి కష్టాలను తీర్చినందుకు ఈటలకు, అందుకు కృషి చేసిన తిరుపతి యాదవ్‌కు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, బీజేపీ నాయకులు సత్యమూర్తి, శేఖర్, రమేష్, హర్జీత్ సింగ్, అరుణ్, బస్తీ వాసులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.